తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 10
శనివారం
01 మార్చి 2025



Follow :

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ కొనసాగుతున్న

# సహాయక చర్యలు

### సహాయ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28(జనంసాక్షి):** ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శుక్రవారం జేపీ బేస్ క్యాంప్ కార్యాలయంలో సహాయక బృందాల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్పీ, ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారి సుఖేందు, టిఎస్ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ ఆలీ,ఆర్మీ అధికారులు కల్నల్ పరీక్షిత్ మెహ్రా, కల్నల్ అమిత్ కుమార్ గుప్తా, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి బలరాం, హైడ్రా అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధుల తో టన్నెల్ కొనసాగుతున్న సహాయక చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అధికారులు ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. వైద్య సిబ్బంది ఆక్సిజన్ అందుబాటులో ఉంచారు. సహాయ చర్యలను మరింత వేగవంతం చేసేందుకుఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంలో 12 బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని వాటిలో ఆర్మీ, నే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్





డి ఆర్ ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఫైర్ సర్వీసెస్, నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, హైడ్రా, సౌత్ సెంట్రల్ రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, బృందాలు నిరంతరం సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేసినట్లు వివరించారు. ప్రమాద ప్రదేశంలో కొనసాగుతున్న సహాయక చర్యలను వేగవంతం చేసేలా సహాయక బృందాలను నిరంతరం పనిచేసేలా పక్కా ప్రణాళికతో సహాయక చర్యలకు కావలసిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ ప్రమాద ప్రదేశంలోని నీటిని పంపుల ద్వారా బయటికి తరలిస్తూ, ప్లాస్మా గ్యాస్ కట్టల ద్వారా శిథిలాలను తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేసినట్లు వివరించారు. సహాయక చర్యలు కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉంచుకుంటూ వీలైనంత త్వరగా కన్వేయర్ బెల్ట్ ను ఉపయోగంలోకి తీసుకురానున్నట్లు, బురదను తీసి వేసేందుకు కావలసిన ఎస్కావేటర్లను సిద్ధం చేసినట్లు వివరించారు. ప్రత్యేక కెమేరాలు, సెన్సార్ల ద్వారా లోపలి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు

# పకడ్బందీ ఏర్పాట్లు

- పరీక్షలు జరిగే ప్రదేశాలలో (163) బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు
- జిల్లాలో 30 సెంటర్లు, 6238 మంది విద్యార్థులు
- మార్చ్ 5 నుంచి 23 వరకు పరీక్షలు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ నిర్వహించడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాల



న్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తుకే విజ్ఞాన శాస్త్రం

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 28, (జనంసాక్షి):** సాంకేతిక, శాస్త్రీయ పరిజ్ఞానంతో యాంత్రికరణ ద్వారా దేనినైనా అధ్యయనం చేసి మెరుగైన ఫలితాలను సాధిస్తూ శరవేగంగా దూసుకుపోతోంది శాస్త్రీయ పరిజ్ఞానం. బాల్యంలోనే భావితరాలకు శాస్త్రీయ పరిజ్ఞానం అందించాలనే సంకల్పంతో.."శ్రీ వాణి విద్యాలయం" ప్రత్యేక దృష్టి సారించింది. "జాతీయ సైన్స్ దినోత్సవం" (విజ్ఞాన శాస్త్రం) సందర్భంగా.. శుక్రవారం న్యాల్ కల్ లోని శ్రీ వాణి విద్యాలయం వారి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల నిర్వాహకులు శివకుమార్ వారి ఆధ్వర్యం, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు "సైన్స్ ఫెయిర్" కార్యక్రమాన్ని నిర్వహించారు. యూకేజీ నుండి 7వ తరగతులకు చెందిన పదుల సంఖ్యలో విద్యార్థినీలు సైన్స్ ఫెయిర్‌లో హాజరై ప్రదర్శించారు.

**ఆకట్టుకున్న శ్రీవాణి విద్యార్థినుల సైన్స్ ప్రదర్శనలు**

విద్యార్థినీలు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ లో.. సోలార్, రోబోటిక్, అగ్నిమాపక యంత్రం, ప్రమాద నివారణ కారు, మానవ జీవితంలో ఆయుర్వేదకం వాడకం, తదితర అంశాలపై విద్యార్థినీలు ప్రదర్శించిన శాస్త్రీయ పరిజ్ఞానం అటు పాఠశాల నిర్వాహకులకు, ఉపాధ్యాయ



బృందానికి, పోషకులకు ఎంతగానో ఆకర్షించింది. స్థానిక జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హనుమంతు, జిల్లా కాంగ్రెస్ నేత కే. భాస్కర్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ సిద్ది లింగయ్య స్వామి, పలువురు హాజరై ప్రదర్శనను వీక్షించారు. చిన్నారుల సైన్స్ ప్రదర్శనను ప్రశంసించారు. బాల్య దశలోనే విద్యార్థినీలకు శాస్త్రీయ పరిజ్ఞానం మరింతగా మెరుగు పరిచేందుకే ప్రతి ఏటా "జాతీయ సైన్స్ దినోత్సవం" సందర్భంగా.. అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యాలత, అరుణ జ్యోతి, సోనీ, పూజిత, శ్రీ విద్య, సుమలత, కవిత, శివకుమార్, పోషకులు పాల్గొన్నారు.



# వనపర్తిలో రేపు సీఎం పర్యటన

### హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్ స్థలాలను పరిశీలించిన ఎస్పీ గిరిధర్

**వనపర్తి,క్రైమ్ పిబ్రవరి 28( జనంసాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్చి 2న వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీసు అధికారులను ఆదేశించారు. వనపర్తి జిల్లాకేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో హెలిప్యాడ్, బహిరంగ సభ,ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో బాలుర పాఠశాల వివిధ కార్యాలయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు, పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలాకు వస్తున్న దృష్ట్యా వనపర్తి కేంద్రంలో హెలీప్యాడ్, పార్కింగ్, బారికేడింగ్, ఏర్పాట్లను శుక్రవారం జిల్లా ఎస్పీ ,జిల్లా పోలీసు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సిఎం,పర్యటన సజావుగా జరిగేలా శాఖ పరంగా పటిష్ట భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని సూచించారు. విఐపి, ప్రజా ప్రతినిధులకు వేరు వేరుగా పార్కింగ్ కు అనువైన స్థలాన్ని గుర్తించాలని తెలిపారు.




బహిరంగ సభకు దూరంగా ప్రజా ప్రతినిధులు, అధికారులకు పార్కింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనాల మూవ్మెంట్ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అవసరమైన చోట బ్యారికేడ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు అన్ని ప్రభత్వ శాఖలు పోలీస్ శాఖకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, బిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి సీఐ, క్రిష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,అప్పలనాయుడు, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, సీసీ ఎస్ సీఐ, రవిపాల్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జేలెందర్ రెడ్డి,గోపాల్ పేట్ ఎస్సై, నరేష్, చిన్నంబావి ఎస్సై, జగన్,ట్రాఫిక్ ఎస్సై, సురేందర్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

## తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి

**మక్తల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం అని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చూపిస్తుందనీ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలుపునకు ప్రతి కార్యకర్త నాయకులు కష్టపడి పని చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రైతుబంధు, రైతు రుణమాఫీ, మహిళలకు 2,500, రైతు పండించిన వరి ధాన్యానికి బోనస్, నిరుద్యోగ భృతి ఇంకా చాలా ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అన్నారు. అందుకే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారు. పటేల్ పట్వారి వ్యవస్థ నుండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆ వ్యవస్థను రద్దు చేసిన మహానుభావుడు కూడు గుడ్డ లేనివారికి ప్రభుత్వ పథకాలు చెందాలని అనే నినాదంతో ప్రజల మనసును దోచుకున్న ఆ మహానుభావుడి స్థాపించిన తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు. అందుకే స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా ఏమిటో చూపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తా మని అన్నారు.



## టీబీ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహా పాటించాలి జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ




**వీపనగండ్ల మార్చి 01 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలోని వీపనగండ్ల, తూముకుంట గ్రామాలలో జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిక్షయ్ శివిర్ వందరోజుల వ్యాధి నివారణ పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షయ వ్యాధులు గుర్తించడానికి తెమడ, ఎక్స్‌రే, రక్తపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. టిబి వ్యాధి పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులకు ఆస్పత్రి సిబ్బంది మందులు పంపిణీ చేయాలని తెలిపారు. వ్యాధిగ్రస్తులకు చెయ్య టీబీ పట్ల అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా సలహాలు ఇవ్వాలని తెలిపారు. రోగులు వైద్యుల సలహాలను ఆసుపత్రి సిబ్బంది సలహాలను తప్పకుండా పాటించాలని సలహా ఇచ్చారు. ఆసుపత్రి సిబ్బంది ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా అన్నివేళల అందుబాటులో ఉండాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యురాలు కవిత, ఆరోగ్య ఎడ్యుకేటర్ కేశవులు, జహంగీర్, ఏఎన్ఎం రామచంద్రమ్మ, భారతి, రాజేశ్వరి, వెన్నెల, టీబీ అవగాహన జట్టు సభ్యులుప్రవీణ్, రత్నం, ధర్మ, గోవిందు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


## ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**గండీడ్ ఫిబ్రవరి28(జనంసాక్షి):**
గండీడ్ మండల పరిధిలోచిన్నవార్వాల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలోశుక్రవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా సి.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి సైన్స్ ప్రయోగాలు గురించి విద్యార్థుల తెలియజేయడం జరిగింది. ప్రదర్శించడం.భౌతిక శాస్త్ర పరిశోధన రంగంలో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శాస్త్రవేత్త,నోబెల్ బహుమతి గ్రహీత సీవీ 'రామన్ ఎఫెక్ట్' కనిపెట్టిన ప్రతి సంవత్సరం నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటున్నాం.నిత్య జీవితంలో సైన్స్ ప్రతి విషయంలో ఉపయోగపడుతుంది. ఉపాధ్యాయులు తోటివిద్యార్థులకు సైన్స్ గురించి తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు అంగడిఅరుణదేవి,ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, కె.వెంకటయ్య,కె.సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ ను వెంటనే పూర్తి చేయాలి : కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కంప్లెక్స్ పనులు త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నారాయణపేట మండలం లింగంపల్లి శివారు సర్వే నెంబర్ 30 లో గల 20 ఎకరాలలో నిర్మించతలపెట్టిన పాఠశాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.21ఫిబ్రవరి నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగిందని వాటికీ సంబందించిన పనులను త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సుమారు రూ.200 కోట్లతో నిర్మిస్తున్న భవన నిర్మాణానికి సంబం దించిన ఏర్పాట్లు త్వరితగిన మొదలు పెట్టాలని అధికా రులకు ఆదేశించారు.కలెక్టర్ వెంబడి డీప్యూటీ ఈ.ఈ.రాము, తహసీల్దార్ తదితరులు ఉన్నారు.



## విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థులకు ప్రేరణ



**మక్తల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** విద్యార్థుల కోసం తరచూ విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించడంతో పాటు విద్యార్థులు పాల్గొనేటట్లు చేస్తే వారు ఎంతో ప్రేరణ పొందే అవకాశం ఉంటుందని ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ తెలిపారు. మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ తిలకించారు. విద్యార్థుల ఆవిష్కరణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ఆవిష్కరణ గురించి చక్కగా వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నూతన ఆవిష్కరణ వైపుగా ఆలోచన చేస్తూ విద్యను అభ్యసించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హరిశ్చంద్ర, రమేష్ గౌడ్, నర్సోజి, లింగప్ప, బాలరాజ్, లక్ష్మీకాంత్ రెడ్డి, జహంగీర్, మహేష్, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భళా బాల శాస్త్రవేత్తలు

**ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు**
**శాంతినికేతన్ లో సైన్స్ దినోత్సవం**




**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సదాశివపేటలోని శాంతినికేతన్ విద్యాలయంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు రకరకాలుగా సైన్స్ పరికరాలను ప్రాజెక్టులను తయారుచేసుకొని పాఠశాలలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యయులు మాలిపటెల్ అరవిందశ్రీ మాట్లాడుతూ ఈరోజు సర్ సివి రామన్ భౌతికశాస్త్ర విభాగం నందు నోబెల్ బహుమతి వరించిన రోజు సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటాంమన్నారు . నేటి బాలలే రేపటి సైంటిస్టులు కాబట్టి ఇలాంటి జాతీయ విధానాలు, జాతీయ భావాలు, జాతికి ఉపయోగపడే కార్యక్రమాలు చేసే మహనీయుల కార్యక్రమాలను పాఠశాలల్లో జరుపుకోవాలి అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకర్‌ను ఢీ కొని యువకుడి మృతి



**సదాశివపేట ఫిబ్రవరి 28(జనంసాక్షి):** వాటర్ ట్యాంకర్ ను ఢీ కొన్ని యువకుడు మృతి చెందిన సంఘటన సదాశివపేట లో చొటు చేసుకుంది.పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం సాయి కార్తీక్ (18),తండ్రి అంబన్న, కులం గొల్ల, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నా నివాసం గురునగర్ కాలనీ తన స్నేహితుని బస్టాండు వరకు దించడానికి వెళ్తుండగా, పట్టణ పురపాలక సంఘం వాటర్ ట్యాంకర్ రహదారిపై డివైడర్ ల మధ్యలో చెట్లకు నీరు పడుతుండగా అసరా ఫంక్షన్లో ఎదురుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడు ట్రాక్టర్ ను వెనక నుంచి ఢీ కొట్టగా , తీవ్ర గాయాలైన యువకుడిని సంగారెడ్డి గోకుల్ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ మహేష్ గౌడ్ తెలిపారు.

## వివాదాస్పద ధర్మకర్త పై చర్యలు తీసుకోవాలి

**కొమురవెల్లి (జనంసాక్షి):** కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టం మహాశివరాత్రి పర్వదిననా పెద్దపట్నం రోజున వివాదాస్పద ఆలయ ధర్మకర్త జయప్రకాష్ రెడ్డి పాదరక్షలు ధరించి చేతిలో కర్ర పట్టుకొని పెద్దపట్నం మొత్తం కలియ తిరిగి భక్తులపై బూతు పురాణంతో తిట్టటం జరిగింది. 2వ వారంలో కూడా ప్రైవేటు బ్యాంకు సిబ్బందిపై కూడా దౌర్జన్యం చేయడం జరిగింది అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ధర్మకర్త ముత్యం నర్సింహులు తెలిపారు. కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ను నియమించ కుండా ఇలాంటి వివాదాస్పద వ్యక్తులకు ఆలయ ధర్మకర్త గా నియమించి ఆలయ పవిత్రతను దెబ్బ తీసే విధంగా కాంగ్రెస్‌పార్టీ పలు పడుతుందని తెలిపారు. ఆలయ ధర్మకర్త జయప్రకాష్ రెడ్డిపై దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఫిర్యాదు చేసి తగు చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున కమిషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్, కొండ శ్రీధర్, సిలివేరు కనకమల్లేశ్,గొల్లపల్లి ఆంజనేయులు, రమేష్, స్వామి, కనకచారీ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో ఘనంగా జరిగిన జాతీయ విజ్ఞాన దినోత్సవం

**అచ్చంపేట ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** సివి రామన్ ఎఫెక్ట్ సందర్భంగా ఫిబ్రవరి 28 జాతీయ విజ్ఞాన దినోత్సవం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐనోల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో ప్రయోగశాలకు సంబంధించి వివిధ పరికరాలు నమూనాలను ప్రదర్శించి విద్యార్థుల యొక్క అనుమానాలను వృత్తి చేస్తూ సైన్స్ పట్ల అవగాహన కలిగించారు తదుపరి విద్యార్థులకు సైన్స్ పట్ల క్విజునిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌లగౌడ్ శంకరయ్య బలరాం నాను సూర్య నారాయణ రవి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**మక్తల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమమును విద్యార్థులచేత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.ఈ.ఓ.అనిల్ గౌడ్ హజరయ్యారు. అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రదర్శనలను సందర్శించి విద్యార్థులకు తన అమూల్యమైన సందేశాన్ని అందించారు. విద్యార్థులు ముందు రోజుల్లో దేశ పురోగతికి తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమమునకు గెస్ట్ ఆఫ్ హానర్‌గా హాజరైన ఏ.జీ.ఎం.భాస్కర్ రెడ్డి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# ప్రత్యేక అవసరాల పిల్లలకు నాణ్యమైన బోధన అందించాలి : కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యాబోధన గావించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నారాయణపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సింగార్బేస్,భవిత కేంద్రంను సందర్శించారు.ఈ సందర్భంలో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బోధన ఏవిధంగా జరుగు తుందో తనిఖీ చేయడం జరిగింది.భవిత కేంద్రంలో జరిగే కార్యక్రమాలు (ఫిజియోథెరపి, హోమం బేసిక్ ఏడ్యకేషన్స్ రించి సంబంధిత ఐఈఆర్ పి,ఎంఈఓలను అడిగి తెలుసు కున్నారు.ఈ కార్య క్రమంలో ఐ ఈ కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్,యాదయ్యా శెట్టి,శ్రీనివాస్ సెక్టోరియల్ ఆఫీసర్, ఎంఈఓ బాలాజీ, శ్రీనివాస్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**రేవల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** గోపాల్ పేట్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, సిఆర్ పీ చంద్రశేఖర్ పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన స్టాల్స్ కాంతి విక్షేపణము, న్యూటన్ మూడవ గమన నియమం, శ్వాసక్రియ వర్కింగ్ మోడల్, అగ్నిపర్వతం పేలడం వర్కింగ్ నమూనా, కాంతి వక్రీభవనం, వర్ష మాపనం, మొక్కలు నీటి శోషణ, నీటి ఆదా, నీటి సాంద్రత ప్రయోగం, ధ్వనికి శక్తి ఉందని తెలియజేసే ప్రయోగం, విద్యుత్ శక్తిని యాంత్రిక శక్తిగా మార్చే ప్రయోగం, మండడానికి ఆక్సిజన్ అవసరమని తెలిపే ప్రయోగం, గణిత నమూనాలు, సౌర కుటుంబంను పరిశీలించి వారిని చక్కగా తయారు చేశారని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, ఉపాధ్యాయుని బృందం వీరమణి, చెన్న పద్మ, సునీత, ప్రవీణ, లక్ష్మి, మహేశ్వరి పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకూడదు

**లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజలక్ష్మి**



**నాగర్‌కర్నూల్, ఆర్సీ, ఫిబ్రవరి 28(జనం సాక్షి):**నాగర్ కర్నూల్ శుక్రవారం నాడు జిల్లా వైద్య మరియు స్వరాజ్యలక్ష్మి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తామన్నారు. ఈరోజు విహన స్కానింగ్ సెంటర్, శ్రీ సత్య సాయి నర్సింగ్ హోమ్ లోని స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. డిసెంబర్ జనవరి, ఫిబ్రవరి నెలలో నిర్వహించిన గర్భవతుల స్కానింగ్ వివరాలను, ఫారం ఎఫ్ లను మరియు రికార్డులను, స్కానింగ్ మిషన్ వివరాలను తనిఖీ చేశారు. లింగ నిర్ధారణ చట్టం గురించి తెలిపే బోర్డులను పరిశీలించి, స్కానింగ్ కోసం వచ్చిన గర్భవతులకు లింగ నిర్ధారణ నిరోధ చట్టం గురించి అవగాహన కలిగించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారికి, చేయించుకున్న వారికి మరియు ప్రోత్సహించిన వారు గర్భ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం శిక్షార్హులు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే మూడు సంవత్సరాలు జైలుశిక్ష, పదివేలరూపాయల జరిమానా వేస్తామని, ఈచట్టం అమలుకు వైద్యులు మరియు ప్రజలు ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివి ఓ రేణయ్య, ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లు పాల్గొన్నారు

# మాదిగ అమరవీరుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి : ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు

## వర్గీకరణ శాస్త్రీయంగా జరగాలి



**వీపనగండ్ల, మార్చి 01 (జనంసాక్షి):**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనలో ప్రాణాల సైతం లెక్క చేయకుండా ఉద్యమంలో పాల్గొని వర్గీకరణ కోసం తమ ప్రాణాలను కోల్పోయిన అమరవీరుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి పరుశురాము మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశంలో మార్చి 1వ తేదీన మాదిగల అమరవీరుల సంస్మరణ దినోత్సవం గా జరుపుకోవాలని ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగ ఉపకులాల వర్గీకరణ శాతం కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చాలామంది తమ ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు రిజర్వేషన్ల శాతాన్ని ఆమోదించుకోవడం రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇవ్వడం అభినందనీయమని అన్నారు. వర్గీకరణ శాస్త్రీయంగా జరగాలని, భవిష్యత్ తరాలకు రాజకీయంగా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో న్యాయంగా అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధానకార్యదర్శి బండారు విష్ణు, మీసాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏదుల మండల ధర్మ సమాజ్ పార్టీ

## అధ్యక్షుడిగా దొడ్ల నాగరాజు ఎన్నిక


**రేవల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గురువారం రాత్రి వనపర్తి జిల్లా, ఏదుల మండల ధర్మ సమాజ్ పార్టీ నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దొడ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి అప్పల రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వీరపాగ రాము ,ఉపాధ్యక్షులు బుర్ర ముక్కు మధు, కార్యదర్శి బంకల కృష్ణరాజులను మండల కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం దొడ్ల నాగరాజు మాట్లాడుతూ 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు తమ రాజ్యస్థాపనకై, తెలంగాణ గడ్డమీద బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యము కై ధర్మ సమాజ్ పార్టీ పోరాడుతుందన్నారు.



# కుర్వ లక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలి

**బి శంకరోల రవి కుమార్**

**మాగనూర్ ఫిబ్రవరి 28(జనం సాక్షి):** కుర్వ లక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోల రవికుమార్ కోరారు. మండలంలోని మందిపల్లి గ్రామం లో చందుబల్ కురువ లక్ష్మి ఇంటి మిద్దె కూలిపోయిన విషయం తెలిసిన వెంటనే వెళ్లి ఆ కుటుంబాన్ని ఓదార్చి విషయాన్ని సంబంధిత అధికారులకు రాష్ట్ర ఒబిసి మోర్చా అధికార ప్రతినిధి శంకరోల్ల రవికుమార్ తెలియజేశారు. నిరుపేద అయిన లక్ష్మి కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని అధికారులను ప్రభుత్వాన్ని కోరారు.ఆయన వెంబడి బిజెపి నాయకులు జయా నంద్ రెడ్డి, మందపల్లి బిజెపి వెంకటప్ప, అంజిరెడ్డి, గోపాల్ రెడ్డి, కురువ వెంకటప్ప, వాకిటి మహేష్, మక్తల్ అశోక్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# డ్రైవర్ పాపిరెడ్డి సేవలు ప్రశంసనీయం : డిఎం.లావణ్య



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**డ్రైవర్ పాపిరెడ్డి సేవలు ప్రశంసనీయమని డిపో మేనేజర్ లావణ్య అన్నారు.నారాయణపేట బస్ డిపో లో డ్రైవర్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన లక్కిడి దొడ్డి గ్రామ వాస్తవ్యులు పాపిరెడ్డి దంపతులకు శుక్రవారం నారాయణపేట డిఎం లావణ్య శాలువాతో సన్మానం చేసి జ్ఞాపిక అందచేసి మిఠాయి తినిపించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాపిరెడ్డి ముప్పై సంవత్సరాలు ఆర్టీసీకి ,ప్రయాణికులకు డ్రైవర్‌గా చేసిన సేవలు ప్రశంసనీయం అని కొనియాడారు.ఇన్ని సంవత్సరాలలో ఒక్క రిమర్కు కూడా లేకుండా పని చేయడం చాలా గొప్ప విషయం అని తెలిపారు.ఆర్టీసీకి సేవ చేయడానికి అవకాశం కల్పించిన కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ నలుగురు ఆడ పిల్లలను,ఒక కొడుకును ఉన్నత చదువులు చదివించి వారిని గొప్ప స్థితిలో పెట్టడం అభినందనీయం అని అన్నారు.పాపిరెడ్డికి ప్రయాణికులు,వివిధ సంఘాలు ,రాజకీయా నాయకులు ఆర్టీసీ ఉద్యోగులు శాలువాలతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ .అలవేలమ్మ,ఆర్టీసీ ఉద్యోగులు నరేందర్,శ్రీశైలమ్మ,హన్మంతు,ఆంజనేయులు,సురేష్,సత్యనారాయణ రెడ్డి, చాంద్ పాషా,వివిధ గ్రామాలప్రయాణికులు హెచ్.నర్సింలు,వెంకట్రెడ్డి,విష్ణు,ఆంజనేయులు,శివారెడ్డి,వీరా రెడ్డి,రాఘవేందర్ రెడ్డి, నాగేందర్‌రెడ్డి, వెంకటేశ్వరమ్మ, ఉమ, చంద్రిక, ఇంద్రజ, భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

**నాగర్ కర్నూల్, ఆర్సీ, ఫిబ్రవరి 28(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జి. లతా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఉదయం 10గంటలకు జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని ఏర్పరిచిన సైన్స్ మేళను విద్యాశాఖ తరపున ఏఎంఓ షర్ఫుద్దీన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను, ఏఎంఓ మరియు ప్రధానోపాధ్యాయురాలు, సైన్స్ ఉపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు అందరూ తిలకించి విద్యార్థిని, విద్యార్థులను ఆనందింప చేశారు. అదేవిధంగా విజ్ఞాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సైన్స్‌పై వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు, క్విజ్ పోటీలు, చిత్రలేఖనం పోటీలు, మరియు మీలో ఎవరు విజ్ఞానవంతులు అనే కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.







# భవన నిర్మాణ కార్మికుల కోసం ఏఐటీయూసీ రాజలేని పోరాటం

## ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్



**సిద్దిపేట టౌన్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** భవన నిర్మాణ కార్మికుల కోసం ఏఐటీయూసీ రాజలేని పోరాటం చేస్తుందని ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ తెలిపారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా కిష్టపురం లక్ష్మన్ మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు థంబ్ సిస్టం రద్దు చేయాలని, నూతన లేబర్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని, సహజ మరణం 5 లక్షలు, ఆక్సిడెంట్ 10 లక్షలు, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5 వేల పెన్షన్, డెలివరీ కి 50 వేలు, పెళ్ళికి 1 లక్ష, అర్హులైన కార్మికులకు డబల్ బెడ్ రూంలు, అడ్డాల వద్ద విశ్రాంతి గదులు, మౌలిక వసతులు కల్పించాలన్నారు. అలాగే హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పాత లేబర్ కార్డులను రెన్యూవల్, రేషన్ కార్డునే ఫ్యామిలీ మెంబర్ కార్డుగా గుర్తించాలని తెలిపారు. కార్మికుల నామినికి బెనిఫిట్స్ , దహన సంస్కారం ఖర్చు 20 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏప్రిల్ 21, 22వ తేదీలలో శంషాబాద్, రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అందె అశోక్, జిల్లా అధ్యక్షుడు బెక్కంటి సంపత్, నాయకులు గజ్జల సురేందర్, మ్యాక యాదయ్య, రాజు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో వైజ్ఞానిక దినోత్సవం

**జోగిపేట ఫిబ్రవరి28( జనంసాక్షి):** అందోల్ మండల పరిధిలోని అక్సాన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు సుమతి కుమారి దీప శ్రీనివాస్ లాయక్ అలీ, విద్యార్థులు పాల్గొన్నారు. డిగ్రీ కళాశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ వైజ్ఞానిక దినోత్సవంలో భాగంగా భౌతిక శాస్త్రం విభాగం అధ్యాపకులు క్విజ్ కార్యక్రమం నిర్వహించారు అలాగే కళాశాల సైన్స్ విద్యార్థులు వివిధ రకాల వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం సంధ్య, భౌతిక శాస్త్ర విభాగం రేష్మదేవి, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# కొమురవెల్లి దేవాలయ ధర్మకర్తపై చర్యలు తీసుకోవాలి



**కొమురవెల్లి (జనంసాక్షి):** కొమురవెల్లి మల్లన్న పవిత్రతను దెబ్బతీసిన ఆలయ డైరెక్టర్ జయప్రకాశ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం రోజున తెలంగాణ గొర్రెల మేకల పెంపకంధారుల సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి మాట్లాడుతూ గొల్ల కురుమల ఆరాధ్య దైవం అయిన కొమురెల్లి మల్లన్నకు మహాశివరాత్రి రోజున ఒగ్గు పూజారులు పసుపు బండారి తో పెద్ద పట్నం వేసి మల్లన్న కళ్యాణాన్ని జరిపిస్తారని ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు వచ్చి పెద్దపట్నం మీద ఉన్న పసుపుబండారిని తీసుకెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమం జరుగుతున్న క్రమంలో పోలీసులు సైతం బూట్లు వదిలేసి దేవాలయం సంప్రదాయాన్ని పాటిస్తారని ఇదే క్రమంలో ధర్మకర్తలు ఉన్నతమైన స్థానంలో ఉండి దేవాలయ సాంప్రదాయాన్ని పాటించాల్సిన వ్యక్తి చెప్పులు వేసుకుని చేతిలో కర్ర పట్టుకొని భక్తులను బెదిరించి గొల్ల కురుమల మరియు భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వ్యక్తిపై చట్టపరమైన శాఖపరమైన కఠిన చర్యలు తీసుకొని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గొల్ల కురుమలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దాసరి మహేష్, నంగి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# సైన్స్ లేకుంటే ప్రపంచ మనుగడ లేదు

## ఎస్,ఎస్,ఎఫ్, రాష్ట్ర అధ్యక్షులు వేదాంత్ మౌర్య



**అల్లాదుర్గం ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** సైన్స్ లేకుంటే ప్రపంచ మనుగడలేదని,సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాన్సువాడ వేదాంత్ మౌర్య అన్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని కస్తూర్బాగాంధీ బాలికలవిద్యాలయం లో సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదాంత్ మౌర్య మాట్లాడుతూ సర్ సీవీ రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రతీ సంవత్సరం జరుపుకోవడం జరుగుతుందని. అయన చేసిన కృషికి గుర్తింపుగా ఆయనకు 1930 సంవత్సరంలో నోబెల్ పురస్కారం దక్కిందన్నారు. దినదినం బారతదేశం అభివృద్ధి పదంలో నడుస్తున్న క్రమంలో కూడా మూడనమ్మకాల ఊబిలో కూరుకుపోయి మూడనమ్మకాల బారినపడి వారి జీవితాలను మరియు ప్రాణాలను సైతం పోగొట్టుకోవడం ఎంతో బాధాకరమని ఆయన అన్నారు.మూడనమ్మకాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషీ చేస్తు సమ సమాజ నిర్మాణానికి తోడ్పాటు అందించాలని కోరారు. సైన్స్ దేని పురస్కరించుకొని మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తు వాటిపైన మ్యాజిక్ ప్రదర్శన చేస్తు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి, ఎస్ఎస్ఎఫ్ నాయకులు నర్సింలు,శ్రీధర్ , ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ సైన్స్ డే



**కౌడిపల్లి ఫిబ్రవరి 28, (జనంసాక్షి):** మెదక్ జిల్లా కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు పాఠశాలలో విద్యార్థులు ఒకరిని మించి ఒకరు పోటీపడి రకారకాల సైన్స్‌కు సంబంధించిన డ్రాయింగ్స్ వేసి వారి యొక్క తెలివితేటలను చాటుకున్నారు. విద్యార్థినులు రంగురంగుల రంగులతో రంగోలి, క్విజ్, పోస్టర్స్, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే సైన్స్ డే ని విద్యార్థులు నలుగురు ఐదుగురు చొప్పున ఒక్కొక్క గ్రూపులుగా కలిసి ఎంతో ఆసక్తిగా ప్రాజెక్ట్ ని కంప్లైంట్ చేయడం, ఎవరికి ఇష్టమైన డ్రాయింగ్స్ వాళ్ళు వేయడమే కాకుండా ఆటపాటలతో సాంస్కృతిక నృత్య కార్యక్రమాలలో సైతం పాల్గొంటామని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం పద్మజ మాట్లాడుతూ నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల కార్యక్రమాల్లో పాల్గొని ఆటపాటలతో, సంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకోవడం ఉపాధ్యాయ బృందాన్ని చూసే వారందరినీ ఆకట్టుకుందన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు, విద్యార్థినులకు మొదటి బహుమతి, రెండవ బహుమతి, అందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్స్ దశరథం, మాధవ్, నాగజ్యోతి, కవిత, మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చారకొండలో కనకదుర్గ ఆలయంలో వైభవంగా రథోత్సవం

**చారకొండ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కనకదుర్గ దేవాలయంలో ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయ చైర్మన్ నారోజు పార్థసారథిచారి ఆధ్వర్యంలో ఉదయం తెల్లవారుజామున వివిధ రకాల పూలతో రథాన్ని అలంకరించి శివపార్వతుల విగ్రహాలతో డప్పులు వాయిద్యాలు మధ్యన గ్రామంలో వీదుల గుండా భక్తులు ఓం నమశివాయ అనుకుంటు రథాన్ని లాగారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన కేశమోని పరమేశ్వరమ్మ జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు కేశమోని అంజయ్య, అలివేలు దంపతులు బక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు నారోజు రవిచారి, మట్ట వెంకటయ్యగౌడ్, ఆంజనేయులుగౌడ్, రామస్వామి, యాదయ్య గౌడ్, బాలచ్చి, జనార్ధన్ రెడ్డి, హరికృష్ణ , భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వయం పరిపాలన



**పాపన్నపేట,ఫిబ్రవరి 28(జనంసాక్షి):** మండల పరిధిలోని యూసుఫ్ పేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్‌గా కోమలంచ శ్రీజ, ఆర్జేడీగా అక్షిత్,జాయింట్ కలెక్టర్‌గా సాత్విక్,డీఈవోగా శ్రీవర్ష, ఎంఈవోగా ఎల్లంపల్లి అర్చన,ప్రధానోపాధ్యాయులుగా అఖిల, శివశంకర్, ఉపాధ్యాయులుగాశ్రీతేజ,స్వాతి,హరిచందన,రిజ్వాన్,వరుణ్‌లువ్యవరించగా,ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలతిదేవి బహుమతులు అందజేశారు.ఉపాధ్యాయ సిబ్బంది పద్మ ,శ్రీనివాస్,నర్సింలు,కనకయ్య,హీరాలాల్,పవన్,రఫీక్,శ్రవణ్,రాజేందర్‌వీరేశంలు పర్యవేక్షించారు.

# మృతుని అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**నంగునూరు ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** నంగునూరు మండల్ తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చెప్పాలా నరసయ్య తండ్రి సాయిలు 64సంవత్సరాలు శుక్రవారం రోజు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పలువురు మృత్నుని పార్థివ దేహానికి నివాళులర్పి%శీ%చి మృతుని అంత్యక్రియల గాను మాజీ సర్పంచ్ ఎలలతా కృష్ణ 4000 రూపాయలు చేర్యాల రాజు 5000 , మాజీ సర్పంచ్ మాల్యాల నర్సింలు 2000, కీర్తిశేషులు మల్యాల రామవ్వ -బాలయ్య జ్ఞాపకార్ధంగావారి కుమారుడు మల్యాల మల్లయ్య, 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

# నవోదయలో ఘనంగా సైన్స్ దినోత్సవం




**బిజినేపల్లి ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ప్రముఖ శాస్త్రవేత్త సి.వి.రామన్ జన్మ దినం సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం నాడు వట్టెమ్ జవహార్ నవోదయ విద్యాలయలో ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బాలాజీ నాయక్ ఆద్వర్యంలో సైన్స్ అధ్యాపకులు జి.వేణుగోపాల్ ,కపిల్ కుమార్, బి.కి.సింగ్,లు విద్యార్ధిని విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. దేశాభివృద్ధిలో శాస్త్రవిజ్ఞాన పాత్రను వివరిస్తూ విద్యార్థులు పలు ప్రదర్శనలు చేశారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**బిజినపల్లి ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల కారుకొండలో సర్ సి.వి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు .విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి గెలుపును విద్యార్థులు బహుమతి అందజేయడం జరిగింది. భారతదేశంలో మొట్టమొదటి నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ నే అలాగే భారతరత్న అవార్డు గెలుపొందిన మొదటి శాస్త్రవేత్త సర్ సివి రామన్ గారు అని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, ఇంద్రాణి, భాగ్యలక్ష్మి, శ్రీకాంత్, లావణ్య ,భారతి, మేఘన,షాహీదా విద్యార్థులు పాల్గొన్నారు.



# కల్వకుర్తిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం

**కల్వకుర్తి ఫిబ్రవరి 28(జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్ పై నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశానికి వెళుతున్న ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మరియు ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డికి కల్వకుర్తి మండల పార్టీ అధ్యక్షులు సింగం విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో వారికి ఘనస్వాగతం పలికారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ కవిత నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణఅధ్యక్షులు మధు, కౌన్సిలర్లు బాజిరెడ్డి, సైదులు గౌడ్, నూనె శ్రీను, మనోహర్‌రెడ్డి, ఈశ్వరయ్య, మాజీ సర్పంచులు జంగయ్య, సుశీల యాదగిరి రెడ్డి, శ్రీను జాగృతి నాయకులూ చిలుక మంజుల,గణేష్, భారతి, కృష్ణ,పరశురామ్, గోపాల్ ,రమేష్,శ్రీనునాయక్ హమీద్,అనిల్,రవికుమార్‌గౌడ్ పాల్గొన్నారు.




# వనపర్తి జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా

## వనపర్తి జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్




**రేవల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం గొప్ప అవకాశాన్ని అందిస్తోందన్నారు. కావున నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ 50 ప్రముఖ కంపెనీలు పాల్గొననున్న ఈ మెగా జాబ్ మేళాలో మీకు తగిన ఉద్యోగ అవకాశాన్ని పొందవచ్చని వనపర్తిజిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత:10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, హయ్యర్ ఎడ్యుకేషన్ పూర్తి చేసినవారందరికీ అవకాశం ఉందన్నారు. ఉద్యోగ అవకాశాలు అనేక విభాగాల్లో ఉన్నాయన్నారు. తేదీ: 01 మార్చి 2025 సమయం: ఉదయం 10:00 గంటల నుండి 3:00 వరకు, స్థలం: వనపర్తి పాలిటెక్నిక్ కాలేజీ, మీ రిజ్యూమ్, విద్యా సర్టిఫికేట్లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, అవసరమైన డాక్యుమెంట్స్ వెంట తెచ్చుకోవాలి. సంస్థల ప్రతినిధులు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని వనపర్తి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పౌరహక్కులపై అవగాహన కల్పించిన పోలీసు, రెవిన్యూ అధికారులు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** పౌర హక్కులపై ప్రజలకు శుక్రవారం నారాయణపేట జిల్లాలోని వివిధ పోలిస్ స్టేషన్ పరిధిలో పోలీసులు రెవిన్యూ అధికారులు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే)నిర్వహించడం జరుగుతుంది అని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరా నితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు.కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్‌శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత , వినియోగించే విదానంల గురించి, పి ఓ ఎ,(పోక్సో చట్టం),పి సి ఆర్(పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు.పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కులవివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు.కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాలలో అందుబాటులోకి బాత్ రూమ్‌లు

**మక్తల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో 10 లక్షల ఎమ్మెల్యే నిధులతో కాంట్రాక్టర్ గోవర్ధన్ బాత్రూమ్స్ నిర్మాణం చేపట్టారు. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ కుమార్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు బాత్ రూమ్ లు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన వెంటనే 10 లక్షల నిధులను కేటాయించి, వెంటనే పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడ్డారని, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి డిగ్రీ విద్యార్థులకు శాశ్వత పరిష్కారం చూయించారని అన్నారు. ఈసందర్భంగా కాలేజీ అధ్యాపక బృందం నాయకులకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, కట్ట సురేష్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.





# సర్వ శిక్ష అభియాన్ సబ్జెక్ట్ మేళా

**గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**వడ్డేపల్లి మండలం మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ పిఎస్ మెయిన్ పాఠశాల నందు సబ్జెక్టు మేళా నిర్వహించారు.ముఖ్య అతిథిగా వడ్డేపల్లి మండల విద్యాశాఖ అధికారి నర్సింహులు పాల్గొని మాట్లాడుతూ పిల్లలు నేర్పిస్తే ఏదైనా నేర్చుకోగలరని, పిల్లలు సృజనాత్మకత,నైపుణ్యాలు కలిగి ఉన్నారని తెలిపారు.ఈ సబ్జెక్టు మేళా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటనర్సమ్మ అధ్యక్షతన తెలుగు, గణితం, ఈవీఎస్, ఇంగ్లీషు సబ్జెక్టుల వారీగా మూడో తరగతి నుండి ఐదవ తరగతి వరకు పిల్లలు వివిధ రకాలైన టీఎల్ఎం మెటీరియాలను ప్రదర్శించి వాటి గురించి వివరిం చారు.క్లస్టర్ జిహెచ్ఎం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ టిఎల్ఎం ద్వారా విద్య బోధించడం చదువులో వెనుకపడ్డవారికి చాలా సులబతరంగ ఉంటుంది.ఈ కార్య క్రమంలో దాదాపు 50 రకాల టిఎల్ఎంలు తయారు చేయటంతో పిల్లలలో ఆలో చన శక్తి పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సభ్యులు, అంగ న్వాడీ సూపర్వైజర్స్ టీచర్లు,పిల్లల తల్లిదండ్రులు మహిళా సభ్యులు, సిఆర్పిఎఫ్ యూత్ హాజరై ప్రదర్శించిన మెటీరియల్స్ ను తిలకించారు.

# బేటీ బచావో,బేటీ పఢావో దశాబ్ది ఉత్సవాలుపై అవగాహన

**మల్దకల్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండల పరిధిలోని పాల్వాయి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో, భేటీ బచావో,భేటీ ఫడవోపై అవగాహన నిర్వహించారు. జెండర్ స్పెషలిస్ట్ చిట్టెమ్మ మాట్లాడుతూ భేటీ బచావో, భేటీ ఫడవో పథకం జనవరి నెలతో పదేళ్లు పూర్తి చేసుకుంది,గత దశాబ్ద కాలంలో ఇది ఒక కీలక పరివర్తన,లింగ అడ్డంకులు, పక్షపాతాలను అధిగమించడంపై దృష్టి సారించిందని,ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు మార్గం సుగమం చేసిందని అన్నారు.ఆడపిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం,మన జిల్లా లింగ నిష్పత్తి గణనీయమైన మెరుగుదలను సాధించాయని అన్నారు. ఫైనాన్షియల్ లిట్రసి లిట్రసి లిటరసీ నాగరాజు మాట్లాడుతూ బాలబాలికల లింగ నిష్పత్తి సమానత్వం కోసం కృషి చేస్తున్నామన్నారు. బాలికలు అన్ని రంగాలలో రాణించాలని పిల్లలు అందరూ చక్కగా చదువుకోవాలని సూచించారు. కమ్యూనిటీ ఎద్యుకేటర్ కృష్ణయ్య, సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి బాలికలకు బంగారు భవిష్యత్ గా ఉంటుందన్నారు.కమ్యూనిటీ ఎద్యుకేటర్ కృష్ణయ్య, మాట్లాడుతూ విద్యార్థులు యువత డ్రగ్స్ గంజాయ్ ఏరాయిను వంటి మత్తు ప్రదాతలు వాడి వారి భావ్యత్తును ఆగము చేసుకోవద్దని, డ్రగ్స్ గంజాయ్ ఏరాయిను వాడితే టోల్ ఫ్రీ నంబర్ 1908 ,100 సమాచారము ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలోజిహెచ్ఎంస్వామి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సైన్స్ ప్రతి మనిషి మనుగడలో ఒక భాగం : ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్

**వీపనగండ్ల, మార్చి 1 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రముఖ భారత శాస్త్రవేత్త నోబుల్ గ్రహిత సి.వి రామన్ జయంతి పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు 35 సైన్స్ ప్రయోగాలను సొంతంగా తయారు చేసి ప్రదర్శించారు,ఈ ప్రయోగాలను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించారు.అశోక్ అనే విద్యార్థి సెన్సార్ వాటర్ సిస్టం ప్రయోగాన్ని, గౌతమ్ అనే విద్యార్థి మంకీ గన్, చందు అనే విద్యార్థి ఎలక్ట్రానిక్ బెల్,మనోజ్ అనే విద్యార్థి మైక్రోస్కోప్ ద్వారా మొక్కల ఆత్మ నిర్మాణాలను ప్రదర్శించటం చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థుల మేధో శక్తిని పెంపొందించడానికి సైన్స్ ప్రయోగాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని,కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని దానికి అనుగుణంగా విద్యార్థులు చదవాలన్నారు .విద్యతోనే భవిష్యత్తు ఉంటుందన్నారు. సైన్స్ ప్రదర్శన అనంతరం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన,క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, మహిపాల్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, శ్రీనివాసు,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గురుపీఠం నిర్మాణ పనులను పరిశీలించిన హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్

**శివ్వంపేట ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** అమావాస్య పర్వదినాన్ని పరిష్కరించుకొని భగలాముఖి శక్తిపీఠంలో బగలాముఖి మాత శుక్రవారం ప్రముఖ హైకోర్టు సీనియర్ న్యాయవాది, శ్రీ గురుఫితం వ్యవస్థాపక చైర్మన్, బగలముఖి ట్రస్టు సభ్యులు జిన్నారం పెద్దగౌని శివ కుమార్ గౌడ్ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి శివకుమార్ గౌడ్, ప్రముఖ వేద పండితులు, బగలాముఖీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, అలాగే (యాదగిరిగుట్ట నూతన దేవాలయం శిల్పి) బాలసుబ్రమణ్యం లతో కలిసి గూడూరు గ్రామ శివారులో నిర్మితమవుతున్న షిరిడీ సాయిబాబా, దత్తాత్రేయ స్వామి ఆలయాలను దర్శించి, అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులు పరిశీలించి నిర్మాణలను వేగవంతం చేయాలని, అలాగే నిర్మాణాలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఆ పక్కనే ఉన్న బాలాలయంలో శివకుమార్ గౌడ్ తదితరులు స్వామివార్ల చిత్రపటాలను దర్శించుకొని అర్చన అభిషేకం, ఇత్యాదిక పూజాధి కత్రువులను నిర్వహించారు.



# ఇంట్లో ఒక్కరి రోడ్డు ప్రమాదంతో కుటుంబం రోడ్డు పాలు



మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి సీఐ కౌన్సిలింగ్

**చేర్యాల ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, కుటుంబంలో ఒక్కరి రోడ్డు ప్రమాదం కుటుంబం మొత్తం రోడ్డు పాలు అవుతుందని చేర్యాల సీఐ ఎల్. శ్రీను తెలిపారు. శుక్రవారం చేర్యాల సర్కిల్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు, వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 28 మంది వాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ ఎల్. శ్రీనివాస్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడంతో ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను, భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబ పరిస్థితి చిన్న భిన్నం అవుతుందని, ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించి,ఎత్తి పరిస్థితిలో రాంగ్ రూట్లో ప్రయాణించవద్దని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి ఇన్సూరెన్స్ వర్తించదు, వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ, డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పకుండా వాహనం నడిపే వారి వెంట ఉండే విధంగా చూసుకోవాలని సూచించి మద్యం సేవించిన వారితో ఈరోజు నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన 28 మందిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ మానస రెడ్డి, సీపీఐ డివిజన్ నాయకుడు వలబోజు నర్సింహా చారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పట్టణ గ్రామీణ వైద్యుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా పి.హుస్సేన్ ఎంపిక



**మానవపాడు, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో, తెలంగాణ పట్టణ గ్రామీణ వైద్యుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా మానవపాడు గ్రామానికి చెందిన డాక్టర్ పి.హుస్సేన్ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాహెర్ ఆధ్వర్యంలో.. ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తామని నూతన జిల్లా అధ్యక్షుడు హుస్సేన్ అన్నారు. గ్రామీణ వైద్యుల కోసం నిరంతరం శ్రమిస్తామన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎష్టీ శంకర్, ఉపాధ్యక్షులుగా కౌసర్ బేగ్, ట్రెజరర్ షాకీర్, ప్రధాన కార్యదర్శిగా దర్గారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్గా ఇబ్రహీం, జాయింట్ సెక్రెటరీగా రాజు, శ్రీను ను ఎన్నుకోవడం జరిగిందని నూతన అధ్యక్షుడు హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న ఆర్ఎంపి పి.ఎం.పిల కోసం నిరంతరం కష్టపడతానని, సమస్య ఉంది అంటే ఎప్పుడు అందుబాటులో ఉంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ పిఎంపి ముఖ్య నాయకులు మురళి శ్రీనివాస్, రజనీకాంతరావు సురే, భీష్మాచారి,ఆర్ఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

# బైబిల్ మిషన్ ప్రార్థన మందిర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



**గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సంగాల పార్క్ సమీపంలోని రింగ్ రోడ్డు దగ్గర బైబిల్ మిషన్ ప్రార్థన మందిరం గుత్తిశాల పాస్టర్ అద్భుత కుమార్ ఆధ్వర్యంలో నిర్మాణం మైన బైబిల్ మిషన్ ప్రార్థన మందిరం పునర్ నిర్మాణ ప్రారంభోత్సవంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు.గుత్తిశాల పాస్టర్ మాట్లాడుతూ గద్వాలలో ఎమ్మెల్యే మాకు ఆత్మీయ మిత్రుడు గద్వాలలో మొదటగా ఈ ప్రార్థన మందిరం ఏర్పాటు చేసినప్పుడు ఎంతోగానో సహకరించారు.ఎన్నోసార్లు గుత్తిలో ప్రార్థన చేశాడు గద్వాలలో కూడా గుత్తి ప్రార్థన మందిరం లాగా ఏర్పాటు చేయాలని క్రైస్తవ మతం వారికి దేవుని పట్ల శ్రద్ధ కలిగించి భక్తి భావం వైపు నడిచే లక్ష్యంతో ఏర్పాటు చేయాలని కోరారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే క్రైస్తవులలో దేవుని పట్ల భక్తి భావంతో జీవిస్తున్నారు. ప్రతి గ్రామంలో చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేస్తున్నారు.గుత్తినందు అద్భుత కుమార్ చెప్పే వాక్యాలను ఎంతోమందిలో మార్పు వచ్చి దురల్వాట్లకు దూరంగా ఉంటూ,భక్తిభావం మంచి నడవడిక అలవార్చుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ,మాజీ కౌన్సిలర్స్ విజయ మెస్ నాగిరెడ్డి,మురళి,నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరవాయిలో సైన్స్ దినోత్సవ సంబరాలు



**మల్దకల్ ఫిబ్రవరి 28(జనంసాక్షి):** మండల పరిధిలోని అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే ప్లేకార్డులు పట్టుకొని పురవీధుల గూండా ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు నినాదాలతో అవగాహన కల్పించారు అనంతరం పాఠశాలలో విద్యార్థులకు తరగతి వారీగా సైన్స్ టాలెంట్ టెస్టులు,క్విజ్, సైన్స్ అవగాహన ర్యాలీ,శాస్త్రీయ దృక్పథం కలిగిన సైన్స్ నాటికలు,నృత్యాలు,60 వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యాయ బృందం అక్షితుడు, ఋషిరాజు, విష్ణు, రవి,ధనుంజయ,సుమలత,అనిత,ఆనంద్,ఈరన్న ,అరుణ పాల్గొన్నారు.

# ఘనంగా సైన్సు దినోత్సవ వేడుకలు



**ఉర్కొండ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో సైన్సు వేడుకలు జరిగాయి. పాఠశాల చైర్మన్ తిరుపతయ్య సివి రామన్ ఫొటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. దాదాపు 100 మంది విద్యార్థులు ప్రయోగాత్మక అమరికలు చేశారు. అలాగే వ్యాస రచన పోటీ మరియు క్విజ్ పోటీ ,ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత అందిపుచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాల్ రాజు ,పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ ,వైస్ ప్రిన్సిపాల్ రామ్ , సైన్సు ఉపాధ్యాయులు , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు..

## వ్యవసాయా మార్కెట్‌యార్డ్‌ను ఘనపురంలోనే ఏర్పాటు చేస్తాం


శాసన సభ్యులు తుడి మేఘారెడ్డి

**ఖిల్లా ఘనపురం 28, ఫిబ్రవరి,(జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోనే వ్యవసాయ మార్కెట్ యార్డు ను ఏర్పాటు చెయ్యాలని స్థానికంగా నే హమాలీ కూలీలు అధికంగా ఉన్నారని మార్కెట్ యార్డ్ స్థానికంగా నిర్మాణం చేపడితే మాకు తాగు జీవానోపాధి దొరుకుతుంది అని స్థానిక హమాలీ సంగం నాయకులు గురువారం ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డికి వనపర్తి క్యాంపు కార్యాలయంలో కలసి వినతి పత్రం ద్వారా తెలపడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి హమాలీ సంగం నాయకులతో మాట్లాడుతూ ఘనపురం టౌన్ లోనే నూతన వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తామని ఇంకా స్థలం విషయంలో ఆలోచిస్తున్నామని త్వరలో ఘనపురం లో సమావేశం ఏర్పాటు చేసి స్థానికులఅందరి అభిప్రాయం మేరకు మార్కెట్ యార్డు నిర్మాణ పనులు చేపడతమని అన్నారు,ఈ కార్యక్రమం లో ఘనపురం హమాలీ సంగం అధ్యక్షులు బాయని శేఖర్, ఆంజనేయులు ,బాలయ్య , కుర్మన్న ,హమాలీ సంగం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**అచ్చంపేట ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** మండల పరిధిలోని ఐనోలు ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేల ఈ కార్యక్రమంలో. కలెక్టర్‌గా హేమంత్ కుమార్. డీఈఓ గా ప్రార్థన. ఎంఈఓగా శృతి, హెచ్ఎం గా స్వాతి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**చారకొండ, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయసైన్స్ దినోత్సవాన్ని జీహెచ్ఎం భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలు, పాఠ్యపుస్తకాల్లోని పటా లను వివిధ రంగుల్లో అలంకరించడంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో ఉపాధ్యాయులు కమలాకర్ రావు అంజయ్య, జైపాల్, రాంబిక్షం, రామకృష్ణ రాజేందర్ రెడ్డి, యాదగిరి, వెంకటరెడ్డి, మల్లికార్జున్, గీతా, ఉమారాణి,బాలోజీ, శ్రీధర్ రెడ్డి, జంగయ్య, దాక్యానాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ సద్వినియోగం చేసుకోండి



**గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రజలకు తెలియజేయడమేమనగా 2020 సంవత్సరంలో వెయ్యి రూపాయలు చెల్లించి ఎల్.ఆర్.ఎస్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాట్లు యజమానులకు అనుమతిలేని లే అవుట్లలో ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనుటకు తెలంగాణ ప్రభుత్వం 2025 సం మార్చి 31వరకు అవకాశం కల్పించింది.అనుమతి లేని లేఅవుట్లో 10% ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి మిగతా కానీ వాటిని కూడా సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్.ఆర్.ఎస్ రుసుము కూడా చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు మార్చి 31వ తేదీ లోపల ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించే వారికి 25% రాయితీ కూడా ప్రకటించింది.ఈ అవకాశం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని గద్వాల మున్సిపల్ కమిషనర్ టీ. దశరథ్ తెలియజేశారు.

## కుర్తిరావుల చెరువులో సైన్స్ డే

**మల్దకల్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండల పరిధిలోని కుర్తిరావులచెరువు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. మండల విద్యాశాఖ అధికారి సురేష్ ప్రారంభించారు.ఏర్పాటు చేసినప్రదర్శనలు అన్నింటిని పరిశీలించే విద్యార్థులను అభినందించడం జరిగింది. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పరిసరాలను పరిశీలించి ప్రశ్నించుకోవడం ద్వారా తగిన కారణాలతో విషయాలను గ్రహించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించడం జరిగింది.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ ,ఉపాధ్యాయులు భాస్కర్ గౌడ్,సుబ్బన్న ,రాజశేఖర్ రెడ్డి, బుచ్చన్న, దస్తగిరి పాల్గొన్నారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతుల ప్రదానం చేశారు.



## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**పెబ్బేరు ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** పెబ్బేరు జాతీయ రహదారిపై శుక్రవారం సాయంకాలం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్సై హరిప్రసాద్ రెడ్డి కథనం మేరకు హైదరాబాదు నుండి తిరుపతి వెళుతున్న ప్రవేట్ బస్సు పెబ్బేరు రంగాపూర్ జాతీయ రహదారి బైపాస్ వద్ద వెళ్తుండగా రెండు కార్లు ప్రమాదానికి గురి అయ్యాయి. ఓవర్టేక్ చేస్తుండగా పెబ్బేరు క చెందిన ముష్టి విష్ణు మృతి చెందారు.ఏడు మంది గాయాల పాలయ్యారు. గాయపడ్డ వారిని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. దీంతో ప్రైవేట్ బస్సు కార్లు ప్రమాదం లో నుజ్జు నుజ్జయాయి. రమగానికి అతివేగమే కారణమని పోలీసులు భావించారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్ రెడ్డి తెలిపారు.





## మొక్కల పెంపకం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి



**అడిషనల్ డిఆర్‌డిఓ రాజేశ్వరి**

**ఉర్కొండ ఫిబ్రవరి 28 (జనం సాక్షి)** :మండల కేంద్రంలోని రైతువేదికలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై 2023-24 యందు చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ కార్యక్రమం ఎంపీడీవో కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో రాజేశ్వరి, (అడిషనల్ డిఆర్‌డిఓ నాగర్కర్నూల్) చంద్రశేఖర్, (ఏపీ డి), జంగయ్య, ఓంబుడ్స్ మెన్ పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజల సమక్షంలో తనిఖీ వివరాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డిఆర్‌డిఓ మాట్లాడుతూ సామాజిక తనిఖీ ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, రాబోయే సంవత్సరంలో కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఈజీఎస్ పనులు చేపట్టాలని, ఎక్కువ మంది కూలీలు పనికి వచ్చునట్లు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఏర్పాటు చేసిన నర్సరీలయందు మొక్కల పెంపకం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది.

## ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా హుస్సేన్



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** గద్వాల జిల్లా కేంద్రంలో తెలంగాణ పట్టణ గ్రామీణ ఆర్.ఎం.పి.పి.ఎం.పి వైద్యుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడిగా మానవపాడుకు చెందిన పి.హుస్సేన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎస్సీ శంకర్, ఉపాధ్యక్షులుగా కౌసర్ బేగ్, ట్రెజరర్ గా షాకీర్, ప్రధాన కార్యదర్శి గా దుర్గారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇబ్రహీం, జాయింట్ సెక్రెటరీలు రాజు, శ్రీనులను ఎన్నుకోవడం జరిగిందని, రాష్ట్రఉపాధ్యక్షుడు తాహెర్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తామని నూతన జిల్లాఅధ్యక్షుడు హుస్సేన్ అన్నారు. గ్రామీణ వైద్యుల కోసం నిరంతరం శ్రమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. మురళి శ్రీనివాస్, రజనీ కాంతారావు , భీష్మాచారి జిల్లాలోని ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న ఆర్ఎంపీ, పి.ఎం.పి లు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి మృతి



**రేవల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** గోపాల్ పేట్ మండల కేంద్రానికి చెందిన కొంకలి మల్లయ్య, తండ్రి సుకన్న, వయసు 40 సంవత్సరాలు, కులం బోయ, వృత్తి వ్యవసాయ కూలీ, మల్లయ్యకు ఇద్దరు భార్యలు, మొదటి భార్యకు ఇద్దరు కుమారులు, రెండవ భార్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సమస్యలతో పాటు అప్పుల బాధతో ఇంట్లో ఎవరు లేని సమయంలో జీవితంపై విరక్తి చెంది మానసికంగా కృంగిపోయి ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకొని చనిపోయాడు. గమనించిన మృతుని తమ్ముడు శివ, భార్య అరుణకు సమాచారం అందించాడు. భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిర్వహించి, మృతదేహాన్ని రక్త బంధువులకు అప్పగించి దర్యాప్తు చేస్తున్నట్లు కే. దామోదర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి: సిపిఐ

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** జిల్లాలో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిపై అధికారులు చట్టరీత్యా చర్య తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జె రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆత్మకు బాబా కాలనీలో టీఎన్జీవో భవనం పక్కన బంగారు శ్రీనివాసులు అనే వ్యక్తి 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించి షాపులను నిర్మిస్తున్నారన్నారు. షాపుల నిర్మాణాన్ని ఆపాలని, ఆక్రమించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కు సిపిఐ నేతలు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదన్నారు. షాపుల నిర్మాణం చేస్తూనే ఉన్నారన్నారు. ఆక్రమణ నుంచి రోడ్డును విడిపించాలని, షాపుల నిర్మాణం ఆపాలని రెండు రోజులుగా ఆత్మకూర్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేస్తున్న అధికారుల నుంచి స్పందన లేదన్నారు. బాధ్యులైన మున్సిపల్ కమిషనర్, టిపిఓను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఆక్రమించిన వ్యక్తిపై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి లో క్రీడా ప్రాంగణం స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించేందుకు క్రీడా ప్రాంగణం బోర్డును కూల్చివేసి, స్థలంలోని చెట్లను నరికి వేశారన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేసిన ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదన్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన పాలకులు ఆక్రమణదారులకు మద్దతు పలుకుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ప్రైవేటు వెంచర్లలో 10 శాతం భూమిని గుడిబడి ఆఫీసు తదితర వాటికోసం ఖాళీ గా ఉంచుతారని,అలాంటి భూములను కూడా జిల్లా లో పలుచోట్ల కబ్జా చేశారని చర్యలు లేవన్నారు. జిల్లావ్యాప్తంగా కబ్జాకు గురైన భూములను గుర్తించాలని, వారి చెరనుంచి నుంచి ఆ భూములను విడిపించాలని, ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, చిన్న కుర్మయ్య, పట్టణ కన్వీనర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ సి సంజీవరెడ్డి సేవలు చిరస్మరణీయం



మాజీ ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** ఎస్‌సి సంజీవరెడ్డి సేవలు చిరస్మరణీయమని, విద్యుత్ శాఖలో అనతి కాలంలోనే సేవలందిస్తూ లక్ష్యసాధన దిశగా పనిచేసి ప్రజలకు కావాల్సిన పనులను గ్రామస్థాయిలో గుర్తించి వాటిని పరిష్కరించడంలో ఎన్నో విజయం సాధించారని మాజీ ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎస్ సి సంజీవరెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి హాజరై పూల బొకే అందించి శాలువతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. డిఈ స్థాయి నుంచి ఎస్ సి పదోన్నతులు పొంది నారాయణపేట జిల్లాకు విద్యుత్ శాఖలో ఆయన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఎలక్ట్రిక్ కాంట్రాక్టర్ జిల్లా అధ్యక్షులు పోలేముని కృష్ణ, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిశీలించిన వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్



**మానవపాడు, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** అలంపూర్ మార్కెట్ యార్డ్ లోని రైతులు పండించిన కందులను పరిశీలించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, శుక్రవారం అలంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ చెప్పిన విధంగా రైతు పండించిన ప్రతి పంటను ప్రభుత్వ పరంగా కొనుగోలు చేయుచున్నారు అని తెలిపారు. కందికి ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకారం క్వింటాలు రూ 7550 ల ప్రకారం పండించిన ప్రతి గింజ కొనడానికి ప్రభుత్వ సిద్ధంగా ఉంది అన్నారు. రైతులు దృష్టిలో ఉంచుకొని దళారుల చేతిలో మోసపోకుండా రైతులు మార్కెట్ యార్డ్ కి తెచ్చుకొని గిట్టుబాటు ధర పొందాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభపై అధికారులతో సమావేశం



**వీపనగండ్ల, మార్చ్ 1 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు మహిళా సమాఖ్య అధికారులకు ముఖ్యసమావేశం, ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ మార్చి 2 తేదీన వనపర్తి జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు మహిళా సంఘాల మహిళలు మండల కేంద్రానికి ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సులు కేటాయించారు. మహిళా సంఘాల సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని మహిళా సమాఖ్య ఏపీఎం బుచ్చన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ వరలక్ష్మి,ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న అక్క చెల్లెల వైజ్ఞానిక ప్రదర్శన

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా ఆదర్శనగర్ లోని స్పెక్రా పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన నమూనాలు పాఠశాలలో ప్రదర్శించారు. పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థిని వరునిక, మూడవ తరగతి విద్యార్థిని శ్రీ షిత ప్రదర్శించిన లివింగ్-నాన్ లివింగ్ థింకింగ్స్ అనే సబ్జెక్టును ప్రదర్శించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ తమ మేధాశక్తిని ఉపయోగించి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచారు.






## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మార్చి, 5 నుండి ప్రారంభంకానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మార్చి, 5 నుంచి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు, రాష్ట్రంలో ఎల్.ఆర్.ఎస్ ల పురోగతి పై శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లతో ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు అత్యంత పకడ్బందీగా ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ సహా ఏ ఒక్కరూ మొబాయిల్ ఫోన్ లోపలికి తీసుకువెళ్ళడానికి అనుమతి లేదని చెప్పారు. పరీక్ష పత్రాలను పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు బందోబస్తు మధ్య పంపించి పరీక్ష పూర్తి అయిన తర్వాత జవాబు పేపర్లను అంతే జాగ్రత్తగా హైదారాబాద్ కు పంపించాల్సి ఉంటుందని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య పరంగా కనీస మందులు, ఒక మెడికల్ ఆఫీసర్, ఆశా ఏ ఎన్.యం లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఈ సారి 12150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారనీ, ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 6457 మంది ఉండగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసేవారు 5693 మంది ఉన్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటికే ఇన్విజిపేటర్లకు శిక్షణ సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సిసి టివి ల ఏర్పాటు, 144 సెక్షన్ అమలు, పరీక్షలు జరుగుచున్నంత సేపు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలను శుభ్రంగా ఉంచటం, తాగు నీటి సౌకర్యం కల్పించాలని, మున్సిపాలిటీ, పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ పై మాట్లాడుతూ జిల్లాలో ఎల్.ఆర్ ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ (ఇన్చార్జి) సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పి సీఈఓ యాదయ్య, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డిపిఒ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దర్జీల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



**శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ప్రపంచ టైలర్స్ దినోత్సవ సందర్భంగా శ్రీరంగపూర్ మండల పరిధిలోని తాటి పాముల గ్రామానికి తోట నరసింహులు మన్నెమ్మ దంపతులు టైలర్ వృత్తిపై ఆవేదన వ్యక్తం చేశారు. గత 47 సంవత్సరాలుగా టైలర్ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారు. మారిన ఫ్యాషన్ ప్రపంచంలో అందరూ రెడీమేడ్ దుస్తుల వైపు మొగ్గు చూపడంతో టైలరింగ్ కు గిరాకీ తగ్గిందని వాపోయారు. తమకు దుస్తులు కుట్టడం తప్ప మరే ఆధారం లేదన్నారు. మరో టైలర్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దర్జీలను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్ సంబంధించి గ్రామాల్లోని టైలర్స్‌తో యూనిఫామ్ కుట్టించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది.

## సిర్సనగండ్ల దేవాలయంలో బ్రహ్మోత్సవాల వేలంపాట వాయిదా



**చారకొండ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండలంలోని సిర్సనగండ్ల సీతారామ చంద్రస్వామి దేవాలయంలో ఏప్రిల్లో జరిగే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం నిర్వహించే కొబ్బరికాయలు ,కొబ్బరి చిప్పలు, తలనీనాలు,లడ్డు, ప్రసాదం, పులిహోర వేలంపాట అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు ఆలయ చైర్మన్ డేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు శక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి వేలం పాట తేదీని త్వరలోనే ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు.

## వెంకట్ ఖ్వాజా దర్గా ఉత్సవాల్లో డాక్టర్ కృష్ణమూర్తి



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 28(జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా వట్పల్లి లోని శ్రీ శ్రీ శ్రీ వెంకట్ ఖ్వాజా దర్గా 39వ ఉర్స్ ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి లోని హెూప్ న్యూరో, కార్డియాటిక్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి పాల్గొని గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయనతోపాటు జనరల్ పిజీసేన్ డాక్టర్ విట్టల్ ,బూత్కర్ తలారి శ్రీనివాస్ లాయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1 న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవము

కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** జిల్లాలోని కొల్చారం మండలం రంగంపేటలో శనివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించనున్నట్లు కొల్చారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లేశంగౌడ్ తెలిపారు. మండల కాంగ్రెస్‌పార్టీ కుటుంబ సభ్యులు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి దండోరా ఉద్యమ నాయకులకు అనుబంధ సంఘాల నాయకులకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరపున మాదిగ మాదిగ ఉపకులాల 40 సంవత్సరాల కల నెరవేరుతున్న వేల మార్చి 1 మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రంగంపేట గ్రామంలో ఉదయం 9 గంటలకు రంగంపేట అంబేద్కర్ చౌరస్తా దగ్గర వారికి పార్టీ తరపున జాతి తరపున ఘన నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. కావున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మాదిగ మాదిగ ఉపకులాల నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

# ఇంటర్ , పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**సంగారెడ్డి జిల్లాలో 54 పరీక్షా కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు**

**122 పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు**



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 28( జనం సాక్షి) :** మార్చ్ 5 వ తేదీ నుండి మార్చ్ 25 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరగనున్న పదవతరగతి పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో శుక్రవారం ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్ , పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు చూసిరాత మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా అవసరమైన సిబ్బందిని నియమించాలన్నారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలు 54 పరీక్ష కేంద్రాలల్లో , పదో తరగతి పరీక్షలు 122 పరీక్ష కేంద్రాలల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి కల్పించాలని, పరీక్ష కేంద్రాల లో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులకు ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 22423 మంది విద్యార్థులు హాజరుతున్నారని తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో పరీక్షలకు 15వేల 984 మంది విద్యార్థులు, ఒకేషనల్ పరీక్షలకు 1681 మొత్తం 17665 మంది విద్యార్థులు, మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్నట్లు, ద్వితీయ సంవత్సరం పరీక్షకు జనరల్ విభాగంలో 17,057, ఒకేషనల్ పరీక్షలకు 1431 మొత్తం 18488 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలవకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్సులు నడిపించాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ పరీక్షా సమయాలు అమలులో పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల తరలింపు పరీక్ష నిర్వహణ తర్వాత పరీక్షా కేంద్రాల నుండి పోస్ట్ ఆఫీస్ లకు జవాబు పత్రాల తరలింపు పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పోలీసు బందోబస్తు పోలీసు బందోబస్తు నడుమ ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల తరలింపు పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్స్, డిపార్ట్మెంటల్ అధికారులతో పాటు , ఫ్లయింగ్ స్క్వాడ్, జిల్లా అధికారులు పరిష కేంద్రాలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవ్ రావు, ట్రైనీ కలెక్టర్ మనోజ్ ,డి ఆర్. ఓ పద్మజ రాణి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ అధికారి గోవిందరాం, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 28 జనంసాక్షి :** రాజోలి మండలం పచ్చర్ల గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరం పై పోలీసులు దాడులు నిర్వహించారు.8 మంది పేకాట ఆడుతుండగా పోలీసుల దాడిని గమనించి అందులో 1వ్యక్తి పరారయ్యాడు పట్టుబడ్డ 7 గురి వ్యక్తుల దగ్గర నుండి 26,900 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**మునిపల్లి, ఫిబ్రవరి 28(జనంసాక్షి):** మునిపల్లి మండలంలోని కంకోల్ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రకరకాల సైన్స్ పరికరాలతో ప్రయోగాలు చేసి వాటి ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేశారు.విజ్ఞాన శాస్త్ర రంగంలో సివి రామన్ చేసిన కృషిని కొనియాడారు. ప్రతి విద్యార్థి విజ్ఞాన శాస్త్ర రంగంలో కృషిచేసి దేశానికి మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి ఉమేష్ విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజారుద్దీన్, రాములు, ఫిర్దోస్ యాస్మిన్, రఫత్ జమీల,నసీం బేగం, సిఆర్ పి శ్రావణిలు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న రావుస్ విద్యార్థినీల సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు





**న్యాల్ కల్, జహీరాబాద్ , ఫిబ్రవరి 28, (జనంసాక్షి):** సాంకేతిక, శాస్త్రీయ పరిజ్ఞానంతో యాంత్రికరణ ద్వారా దేనినైనా అధ్యయనం చేసి మెరుగైన ఫలితాలను సాధిస్తూ శరవేగంగా దూసుకుపోతోంది. శాస్త్రీయ పరిజ్ఞానం. బాల్యంలోనే భావితరాలకు శాస్త్రీయ పరిజ్ఞానం అందించాలనే సంకల్పంతో ప్రముఖ విద్యా సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. "జాతీయ సైన్స్ దినోత్సవం" (విజ్ఞాన శాస్త్రం) సందర్భంగా.. శుక్రవారం సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ పట్టణ సమీపంలోని "రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్" వారి ఆధ్వర్యంలో 24-25 విద్యా సంవత్సరానికి గాను జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. స్కూల్ చైర్మన్ నితిన్ రావు, సమన్వయకర్త విజయ లక్ష్మి, ప్రిన్సిపల్ విజయ విశాలాక్షి వారి ఆధ్వర్యం, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు "సైన్స్ ఫెయిర్" కార్యక్రమాన్ని నిర్వహించారు. యూకేజీ నుండి 9వ తరగతులకు చెందిన దాదాపు 100 మంది విద్యార్థినీలు సైన్స్ ఫెయిర్‌లో హాజరై ప్రదర్శించారు.



**ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు :** విద్యార్థినీలు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్‌లో.. సోలార్, రోబోటిక్, రక్త పరీక్షలు, వివిధ రకాల నమూనా పరీక్షలు, అగ్నిమాపక యంత్రం, ప్రమాద నివారణ కారు, మూడు విధములైన కారు పరికరం, అందుడి కర్ర పరికరం, బొగ్గు గని, మానవ జీవితంలో ఆయుర్వేద కం వాడకం, తదితర అంశాలపై విద్యార్థినీలు ప్రదర్శించిన శాస్త్రీయ పరిజ్ఞానం అటు పాఠశాల నిర్వాహకులకు, ఉపాధ్యాయ బృందానికి, పోషకులకు ఎంతగానో ఆకర్షించింది. ప్రతిభ చాటిన విద్యార్థినీలకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ లను అందజేశారు. కార్యక్రమంలో రావుస్ స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, పోషకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు

## అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాలన్నడిగడ్డ, ఫిబ్రవరి 28 జనంసాక్షి :** పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అయన మాట్లాడుతూ మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 40 పరీక్షా కేంద్రాల్లో 7,717 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు 40 చీఫ్ సూపరిడెంట్స్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 4 రూట్ ఆఫీసర్స్, 40 డిపార్టుమెంటల్ ఆఫీసర్స్,14 సెంటర్ కస్టోడియన్స్, 40 సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా,పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిల్స్‌ను పోస్టాఫీసులకు తరలింపు భద్రంగా జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేయాలాని పోలీస్ అధికారులకు ఆదేశించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు, డి.ఈ.ఓ అబ్దుల్ గని,డిప్యూటీ జెడ్పీ సీఈఓ నాగేంద్రం,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిద్దప్ప, విద్యుత్ శాఖ అధికారి ఈ.ఈ రమేష్ బాబు,మున్సిపల్ కమిషనర్లు, ఆర్టీఓ, ఆర్టీసీ, పోలీస్, పోస్ట్ ఆఫీస్ శాఖల సహాయ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించాలి

**జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు**

**నారాయణ ఈ-టెక్నో స్కూల్‌లో అకాడమిక్ ఫెయిర్-2025 విజయవంతం**



**వనపర్తి క్రైమ్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని నారాయణ ఈ-టెక్నో స్కూల్‌లో అకాడమిక్ ఫెయిర్-2025 ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో ప్రయోగాత్మక అంశాలను రూపొందించి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సందర్శకులకు వివరించారు. విద్యార్థుల రీసెర్చ్ మైండ్, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రదర్శించే ఈ ఫెయిర్ అందరి దృష్టిని ఆకర్షించింది.

**విద్యార్థుల విజ్ఞానానికి పునాది : శ్రీనివాసులు**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ, "ఇలాంటి ఫెయిర్‌లు విద్యార్థుల్లో విజ్ఞానానికి పునాది వేస్తాయి. ప్రాక్టికల్ నాలెడ్జ్ ద్వారా పిల్లలు సైన్స్‌ను గమనించి, అర్థం చేసుకోవడమే కాకుండా, తమ సృజనాత్మకతను ప్రదర్శించే అవకాశం పొందుతారు" అని పేర్కొన్నారు. అలాగే, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు.

**సృజనాత్మకతకు వేదిక : గోపాల్ రెడ్డి**

నారాయణ స్కూల్స్ జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "మా విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం, గణితం, సాంఘిక శాస్త్రం వంటి అన్ని రంగాల్లోనూ వారి నైపుణ్యాన్ని చూపిస్తున్నారు. విజ్ఞానపరంగా ఇలాంటి ప్రయోగాలు చేయడం ద్వారా వారి సృజనాత్మకత మరింత పెరుగుతుంది" అని అన్నారు.

**పరిశోధనాత్మక ఆలోచనలకు మద్దతు : వెంకట రమణ రెడ్డి**

డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ, "ఈ ఫెయిర్ ద్వారా విద్యార్థుల పరిశోధనా ఆలోచనలకు సహకారం అందించాం. సైన్స్, మేథమేటిక్స్, టెక్నాలజీ రంగాల్లో వారు మరింత చొరవ చూపేలా ప్రోత్సహించాం. భవిష్యత్తులో మరింత శ్రద్ధ వహించి, పిల్లలు ప్రపంచ స్థాయి ప్రతిభను ప్రదర్శించేలా మార్గదర్శనం అందిస్తాం" అని తెలిపారు.

**శాస్త్రవేత్తలుగా ఎదగాలి : వెంకట్ రెడ్డి**

అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రయోగాత్మక అధ్యయనం ద్వారా విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుంది. పిల్లలు పుస్తకాలకే పరిమితం కాకుండా, ఆచరణాత్మకంగా ప్రయోగాలు చేస్తేనే నిజమైన విజ్ఞానం సాధ్యమవుతుంది. ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల స్థాయిలోనే శాస్త్రవేత్తల్ని తయారు చేయగలవు" అని అభిప్రాయపడ్డారు.

**విద్యార్థుల అద్భుత ప్రదర్శనలు**

ఈ ఫెయిర్‌లో విద్యార్థులు పలు సైన్స్ ప్రాజెక్టులు, మేథమెటిక్స్ మోడల్స్, సోలార్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎన్విరాన్‌మెంట్ ఫ్రెండ్లీ టెక్నాలజీస్, రోబోటిక్స్ వంటి అంశాలను ప్రదర్శించారు. వర్షపు నీటి సంరక్షణ, ప్రాక్టికల్ ఎలక్ట్రిసిటీ, సముద్రజలాన్ని తాగునీటిగా మార్చే పద్ధతులు, వ్యర్థ పదార్థాలను ఉపయోగించి కొత్త ఉత్పత్తులను తయారు చేయడం వంటి ఆవిష్కరణలు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

**తల్లిదండ్రుల ప్రశంసలు**

ఫెయిర్ సందర్శించిన తల్లిదండ్రులు, "ఇలాంటి విద్యా కార్యక్రమాలు పిల్లల భవిష్యత్తుకు చాలా ఉపయోగకరమైనవి. పుస్తకాలకే పరిమితం కాకుండా, నిజమైన ప్రాయోగిక విజ్ఞానాన్ని అలవరచుకోవడం ఎంతో అవసరం" అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆర్%డ%డి టీం సభ్యులు అనిల్, స్వాతి, సంగీత, ప్రిన్సిపల్ రామ్మూర్తి, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు. ఫెయిర్ విజయవంతంగా ముగియడానికి టీచర్లు ముఖ్య భూమిక పోషించారు.



# మళ్లొస్తాం దుర్గమ్మా.. ఏడుపాయల దుర్గమ్మా

## కన్నుల పండుగగా సాగిన రథోత్సవం

**మెదక్ జిల్లా బ్యూరో/పాపన్నపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** గత మూడు రోజులుగా కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా వన దుర్గామాతకు మొక్కులు చెల్లించుకున్న భక్తజనం అమ్మవారిని దర్శించుకుని పులకించిపోయారు. వన దుర్గ భవాని దేవాలయానికి పై భాగంలో మంజీరా నదిపై నిర్మించిన ఘనపూర్ ప్రాజెక్టు నిండుగా నీళ్లతో ప్రవహిస్తుండడంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో అమ్మవారిని తనివితీరా చూసి తన్మయత్వం చెందారు. జాతరలో ఏర్పాటు చేసిన జాయింట్ వీల్స్, చిన్నారుల ఆట బొమ్మలు, టూరింగ్ టాకీసులు, పచ్చబొట్లు, టాటూస్ భక్తులకు ఆటవిడుపును కలిగించాయి. మూడు రోజులపాటు ఉల్లాసంగా... ఆహ్లాదభరితంగా గడిపిన భక్తులు మళ్ళొస్తాం... దుర్గమ్మా... ఏడుపాయల దుర్గమ్మా అంటూ ముల్లె ముతా సర్దుకొని వాళ్ళ ఇళ్లకు తిరిగి ప్రయాణం అయ్యారు.

జిల్లాలోని పాపన్నపేట మండలం నాగుసాన్పల్లి గ్రామ శివారులోని మంజీరా నది పాయల్లో కొలువైన వన దుర్గమ్మను లక్షలాది మంది భక్తుల ఇలవేల్పైన వనదుర్గమ్మ కొలువైన ఏడుపాయల అడవుల్లో ఎన్నో రకాల అనుభూతులు పొందారు. మదిలో ధ్యానం. దుర్గమ్మ నామంతో ఏడుపాయల క్షేత్రం అధ్యాత్మిక



వాతావరణం నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి దుర్గా భవాని మాతను దర్శించుకున్నారు. పలు మొక్కులు చెల్లించుకున్నారు. దీవించమ్మ... వనదుర్గమ్మ తల్లి అని వేడుకున్నారు. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మూడవ రోజు శు క్రవారం రథోత్సవం కన్నుల పండువగా సాగింది. రథాన్ని పువ్వులతో సుందరంగా అలంకరించారు. హరిత ప్రాంగణం నుండి రాజగోపురం వరకు మాత నామస్మరణతో ఈ ప్రక్రియ అట్టహసంగా జరిగింది.భక్తులు ఆర్టీసీ బస్సులో,ప్రైవేట్ వాహనాలలో తిరుగు ప్రయాణం అయ్యారు. ఆలయ ఈవో చంద్రశేఖర్,వివిధ శాఖ అధికారులు,నాగ్సాన్ పల్లి గ్రామ ప్రజలు, తదితరులు ఉన్నారు.



**ఎస్పీ ఉదయ్ కుమార్ ఆదేశాలతో పటిష్ట బందోబస్తు**

ఏడుపాయల ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం సాయంత్రం రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో రథంగోలి వద్ద నిలిపిన రథంపైకి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చారు. రథం ఎదుట 18 రకాల పనిబాటలవారు పట్టు పరిచి, అన్నాన్ని హారతిగా పోసి దూపదీపాలు, పసుపు, కుంకుమ పెట్టి గుమ్మడికాయ, కొబ్బరికాయలు కొట్టి రథాన్ని ప్రారంభించారు. పోతరాజుల విన్యాసాలు, భక్తుల జయజయ ధ్వానాల మధ్య రథం గోలి నుంచి రాజగోపురం రథయాత్ర కొనసాగింది. రథోత్సవాన్ని తిలకించడానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఆలయ ఈవో చంద్రశేఖర్ , పునరుద్ధరణ కమిటీ సభ్యులు డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ రూరల్ రాజశేఖర్ రెడ్డి, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

**దుర్గమ్మను దర్శించుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే**

మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం ఏడుపాయల జాతర పురస్కరించుకొని వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ వనదుర్గామాత



ఆశీస్సులతో మెదక్ జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయా అర్చకులు ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం జాతరలో ప్రతి ఏటా మాదిరిగా గాజులు కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ లు బాల గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రెడ్డి,మాజీ ధర్మకర్తలు మనోహర్ దుర్గయ్య కిష్టయ్య, తాజా మాజీ సర్పంచ్ లు జగన్,గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, శ్రీనాథ్ రావు,బద్రి మల్లేశం,నవీన్ గౌడ్,నాయకులు దుర్గయ్య, వెంకటేశం, సాయిరెడ్డి,బాబా గౌడ్, బాలరాజ్, సాయిరెడ్డి, కిష్టయ్య, కిష్టాగౌడ్, శంకర్ సెట్, శ్రీనివాస్,మల్లేష్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# పింక్ బుక్కులో అందరి చిట్టా రాసుకుంటాం

- బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే వారిని ఎవరినీ వదిలిపెట్టం
- సీఎం సొంత జిల్లా నుంచి చెబుతున్నా కచ్చితంగా పింక్ బుక్కును మైంటైన్ చేస్తాం
- ఎస్ ఎల్ బిసి హాయక చర్యలను వదిలేసి కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కు మంత్రులు వెళ్లడం సిగ్గుచేటు
- జిల్లా గ్రంథాలయానికి కపిలవాయి పేరును పెట్టాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వేధించే వారు ఎంత పెద్ద నాయకులైనా, అధికారులైనా వదిలిపెట్టేలేదే లేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.సీఎం సొంత జిల్లా నుంచి చెబుతున్నా కచ్చితంగా పింక్ బుక్కు మైంటైన్ చేస్తాం, పింక్ బుక్కులో అందరి చిట్టా రాసుకుంటాం,మాకూ టైమ్ వస్తుంది, అప్పుడు అందరి సంగతి చెప్తాం అని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.తెలంగాణ జాగృతి అధ్వర్యంలో శు క్రవారం బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనడంతో పాటు నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనకు వచ్చిన ఎమ్మెల్సీ కవిత కొల్లాపూర్ నియోజకవర్గం సింగోటంలోని శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయాన్ని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తో కలిసి సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నారని, చిన్న విమర్శ చేసినా, ప్రశ్నించినా అక్రమ కేసులు పెట్టిస్తున్నార మండిపడ్డారు. శ్రీధర్ రెడ్డి అనే కార్యకర్తను దారుణంగా చంపేసినప్పటికీ పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేయడం లేదని, కాంగ్రెస్ నాయకులు హంతకులకు కొమ్ముకాస్తున్నారని ధ్వజమెత్తారు.మా మీటింగు కోసం ఫ్లెక్సీలు కడితే పరమేశ్వర్ అనే కార్యకర్తపై మంత్రి జూపల్లి దాడి చేయించారు. ఇదేమి రాజ్యం ? కాంగ్రెస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు ?

శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ఎస్ ఎల్ బీసీ లో పనిచేస్తున్న కార్మికులు వారిస్తున్న అధికారులు నిర్లక్ష్యంగా విధులకు పంపడం వల్లే ఎస్ ఎల్ బీసీ లో ప్రమాదం చోటుచేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మహిళా దినోత్సవం లోపు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రతిపక్ష పార్టీగా బాధ్యతతో పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

కొడంగల్ ప్రాజెక్టు పేరుతో ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి నాటకాలు ఆడుతున్నారని బీమా ప్రాజెక్టు ద్వారా నీటిని తీసుకోకుండా గోదావరి నది నుండి నీటిని తరలించే విధంగా ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు నల్గొండ జిల్లాల రైతులను దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు దిండి ప్రాజెక్టు పనులను ప్రారంభించడం జరిగిందని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను 60 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు పనులలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు కూడా సరిగా ఇవ్వడం లేదని తమ బృందం దృష్టికి తీసుకువచ్చారని వివరించారు. 8 మంది కార్మికుల ప్రాణాలు కుట్టుమిట్లాడుతుంటే అధికార పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని మంత్రుల వైఖరిలో మార్పు రావాలని అన్నారు. తాము అధికారంలో ఉన్న సమయంలో నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనానికి సాహితీవేత్త కవి కపిలవాయి లింగమూర్తి పేరు పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ




సమావేశంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి రాష్ట్ర నేత బైకని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాషరావు, మున్సిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్, వైస్ చైర్మన్ బాబురావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగన మోని కిరణ్, బిజినపల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ తో పాటు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

**కుల సర్వే పూర్తి నివేదిక బయటపెట్టాలి : కవిత**

నాగర్ కర్నూల్ లోని వెలుగు ఫంక్షన్ హాల్ లో జరిగిన బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వే పూర్తి నివేదికను బయటపెట్టాలని, గ్రామాల వారీగా కులాల వారీగా జనాభాను బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు వేర్వేరు బిల్లులను పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. బీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో ఇండియా అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు.